## నేటి నుంచి నవదుర్గ యాగం



నవదుర్గా యాగం కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, అక్టోబర్ 12:** లోకకల్యాణార్థం చేసే ఏ కార్యానికైనా తన సహాయ సహకారాలు ఉంటాయని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని రత్నాలయ ప్రాంగణంలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న యాగస్థలిని గురువారం మంత్రి సందర్శించారు. యాగానికి కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లకు సహకరించాలని సంబంధిత గ్రామ పంచాయతీ పాలకవర్గానికి, అధికారులకు సూచించారు. ముందుగా రత్నాలయ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనాలు అందజేశారు. యాగశాలలో జెండా, కరత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే యాగంలో తొమ్మిది ప్రధాన యజ్ఞాలను 36 హోమ కుండాలతో నవరాత్రి పూజలో చేసినట్లు నవవారణ పూజ, దుర్గాదేవి దేవత నవరూపాలను మహామేరు శ్రీచక్ర లోకి ఆవాహన చేయడం జరుగుతుందన్నారు. మూడు రోజుల యాగంలో మొత్తం 1008 కుటుంబాల ప్రత్యక్షంగా పాల్గొనవచ్చునని, 15న సాయంత్రం 1008 మంది మహిళా భక్తుల ప్రాతినిధ్యంతో జరిపే సహస్ర సహస్రార్చనతో కూడిన నవదుర్గ యాగాన్ని పెద్ద సఖ్యలో కేరళతో పాటు యవత్ భారత దేశానికి చెందిన తంత్రవేత్తలు, పురోహితులు, సన్యాసినులు ముందుండి నడిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనితలాలయ్య, సర్పంచ్ గుర్క కుమార్‌యాదవ్, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## హుక్కా సెంటర్‌పై పోలీసుల దాడులు

**కీసర, అక్టోబర్ 12:** హుక్కా సెంటర్‌పై పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య కథనం ప్రకారం.. నాగా రం మున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో కేఫ్ షాప్ పేరిట ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకొని అందులో హుక్కా సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్‌లో గుట్టు చప్పుడు కాకుండా హుక్కా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దాడి చేసి మజ్జి సాయి, బ్రమేంద్రను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మృతుడు గోపాల్ (ఫైల్)

**కీసర, అక్టోబర్ 12:** బైక్‌పై వెళ్తున్న ఓ యువకుడిని జీహెచ్‌ఎంసీ లారీ ఢీకొట్టడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య కథనం ప్రకారం..నగరంలోని బొల్లారం లాల్‌బజార్‌కు చెందిన పూల గోపా ల్ (33) పాల వ్యాపారం చేసే కొండల్ దగ్గర సేల్స్‌బాయ్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం గోపాల్ పాలను తీసుకెళ్లి వినియోగదారునికి అందజేసేందుకు బైక్‌పై నాగారంకు వచ్చాడు. నాగారం మున్సిపాల్టీ ప్రధాన కేంద్రంలోని మంజీరా బార్ దగ్గరకు రాగానే జీహెచ్‌ఎంసీ చెత్త లారీ అత డు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో గోపాల్ ఒక్కసారిగా కింద పడిపోయి తల పగలడతో అక్కడికక్కడే పడి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్‌పోస్టుల వద్ద వాహనాలు తనిఖీ

**కీసర, అక్టోబర్ 12:** ఎన్నికల సందర్భంగా కీసర పోలీసుస్టేషన్ పరిధిలోని ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద సీఐ వెంకటయ్య తన సిబ్బందితో కలిసి గురువారం పలు వాహనాలను తనిఖీ చేశారు.పలు వాహనాల్లో తరలిస్తున్న రూ.5లక్షల నగదును స్వాధీనం చేసుకొన్నారు.

# జంగయ్యయాదవ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్‌ఎస్ శ్రేణులు

### వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని మంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి. పక్కన మేయర్ బుచ్చిరెడ్డి,కార్పొరేటర్లు

**బోడుప్పల్, అక్టోబర్12:** మేడ్చల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిపై కాంగ్రెస్ నేత తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆలియాస్ జంగయ్యయాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై బోడుప్పల్ బీఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. గురువారం బొమ్మక్ బాలయ్య ఫంక్షన్ హాల్‌లో పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశానికి బీఆర్‌ఎస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు డాక్టర్ ప్రీతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ...బోడుప్పల్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన మంత్రి చామకూర మల్లారెడ్డిపై కాంగ్రెస్ నేత వజ్రేశ్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వజ్రేశ్‌యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని, లేదంటే అతన్ని అడ్డుకుంటామని స్థానిక కార్పొరేటర్లు, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు హెచ్చరించారు. బోడుప్పల్ దాహార్తిని శాశ్వతంగా తీర్చిన ఘనత మంత్రిమల్లారెడ్డికే దక్కుతుందనిసంజీవరెడ్డి పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు:మేయర్

ఐదున్నర దశాబ్దాలు పాలించిన స్కాంల కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగినబుద్ధి చెబుతారని బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న తోటకూర వజ్రేశ్‌యాదవ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిపై చేసిన వాఖ్యలను అర్థరహితమని అన్నారు. కాంగ్రెస్‌కు డిపాజిట్ గల్లంతు కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాలకృష్ణ,స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు కె.రాంచంద్రారెడ్డి, మోదుగు శేఖర్‌రెడ్డి,బొమ్మక్ బాలయ్య,జడిగ రమేశ్,చంటి శ్రీను,ఉప్పరి విజయ్, మోతెరాజు, సిగురు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 12:** అనారోగ్యంతో మృతి చెందిన శివకుమార్ కుటుంబానికి నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్‌ఎస్ నేత కౌకుంట్ల రాహుల్‌రెడ్డి, ప్రశాంత్‌నగర్ కాలనీ వాసులు కలిసి రూ.82 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నాగారం మున్సిపాలిటీ ప్రశాంత్ నగర్‌కు చెందిన బొల్ల శంకర్ అల్లుడు శివకుమార్ గురువారం మృతి చెందారు. ఆర్థిక సహాయం చేసిన చైర్మన్, కౌన్సిలర్, నాయకులు,కాలనీ ప్రశాంత్ నగర్ కాలనీ వాసులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



మృతుడి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం చేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, కాలనీ వాసులు

## క్షేత్రస్థాయినేతలు ఓటింగ్‌పై అవగాహన పెంచాలి

జగద్గిరిగుట్ట, అక్టోబర్12: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వివేకానంద్ భారీ మెజారిటీ సాధించేలా కృషిచేద్దామని కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ కోరారు. రంగారెడ్డినగర్‌లో గురువారం పలుకాలనీలు, బస్తీలకు చెందిన బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఆయ్యారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని తెలియజేయాలన్నారు. ఓ టింగ్ శాతం పెరిగేందుకు ఆయా ఓటర్లకు పోలింగ్ కేంద్రం సమాచారం అం దేలా చూడాలన్నారు. వివేకానంద్‌ను మూడోసారి గెలిపించడంలో ప్రాంతీయ నేతలు, బూత్ కమిటీలే ప్రధాన ప్రాత వహించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీల సంక్షేమ సంఘాలుమహిళాప్రతినిధులు, ఉన్నారు.

# గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి రిమాండ్

కుత్బుల్లాపూర్,అక్టోబర్12: జోమాటో బ్యాగులో గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తిని పట్టుకొని రిమాండ్ చేసిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గం మధురానగర్‌లో నివాసం ఉంటున్న అస్సాం రాష్ట్రానికి చెందిన దీపాంకర్ మేదీ(25) కూలీ పనులు చేసుకుంటూ జీవనం పొందుతున్నాడు. ఈ నెల 11న జోమాటో బ్యాగులో ఉన్న సరుకును మరో వ్యక్తికి ఇస్తే అతడు నీరు రూ.5 వేల ఇస్తాడని ఓ వ్యక్తి చెప్పడంతో, ఆ బ్యాగును తీసుకొని గుండ్లపోచంపల్లి చౌరస్తాకు వచ్చాడు. చాలా సేపు నుంచి ఓ వ్యక్తి అనుమానస్పదంగా జోమాటో బ్యాగు వేసుకొని తిరుగుతున్నాడని వచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. అతడి బ్యాగులో 10 కిలోల ఎండు గంజాయి బెండలు లభించాయి. నిందితుడిని స్థానిక పోలీస్‌స్టేషన్ తరలించి విచారించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## సమస్యల పరిష్కారం కోసం మేయర్‌కు వినతి

దుండిగల్,అక్టోబర్12: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పలు కాలనీలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు స్థానిక సమస్యలపై గురువారం మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలను అందించారు.

# స్వయం ఉపాధి వైపు అడుగులు..అభినందనీయం



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలతో కమాండెంట్ సన్నీ

కొండాపూర్, అక్టోబర్ 12 : మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తు ముందుకు సాగడం అభినందనీయమని కొండాపూర్ పోలీసు బెటాలియన్ కమాండెంట్ సీ సన్నీ అన్నారు. బెటాలియన్‌లో జన శిక్షణ సంస్థాన్ (జేఎస్‌ఎస్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉమెన్ ఎంపవర్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన జేఎస్‌ఎస్ డైరెక్టర్ రామ్మోహన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. తమతో పాటు మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకుంటున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో భాగంగా టైలరింగ్, ఎంబ్రాయిడరీ వర్క్, మగ్గం వర్క్‌లలో 3 నెలల పాటు ప్రత్యేక శిక్షణను పొందినట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్‌లో నివాసం ఉంటున్న మహిళలు పాల్గొన్నారు.

## పేకాటస్థావరంపై పోలీసుల దాడులు

కుత్బుల్లాపూర్,అక్టోబర్12: గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై పేట్ బషీరాబాద్ పోలీసులు దాడులు చేసి నగదు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ రాంనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం జయభేరి బొబ్బిలి ఎంపైర్ ప్లాట్‌లో పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలంపై దాడులు చేయగా ఐదుగురు పేకాటరాయుళ్లు వారి వద్ద లభించిన లక్షా 17,970 నగదును స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ చేసిన్నట్లు తెలిపారు.

**PUBLIC NOTICE**

This is to inform the General Public that the Original Sale Deed Document No. 2817/2005 Dated 09.05.2005 SRO Shamirpet belonging to **Sri P Narsimha Reddy, S/o. Late. G Goura Reddy** deposited under Equitable Mortgage as Security for the Credit facility Sanctioned to **M/s. Varun Breeding Farms Private Limited** Was Lost and misplaced during the shifting of the records of branch in the Premises during repairs and renovation works from 2nd Floor to 3rd Floor and the said fact of the same was brought to our notice by the Verification of Auditor of our Canara Bank. And it was custody of the branch. Now in lieu of the said fact branch obtained a certified copy of the said documents with an intention to use it. In the place of the Lost Original Document for all Practical Purpose, whatsoever as per extant law. In the Circumstances referred above the finder of the said Lost document is hereby advised to handover the same to the branch and further. If any body has got any claim or right whatsoever over the Title in respect of the above said Lost Title Deed, Please contact the undersigned in writing within **7 days** from the date issuance of this Public Notice failing which my client will proceed to compete the usual formalities in connection with the release of the said certified of the Original Document and copy of FIR and Paper Public in the Place of Original document and please note that any claim, if any made thereafter shall not be entertained and it will be presumed that no other persons has/have got any right or claim whatsoever over the above said immoveable property represented by the said Lost Sale Deed Document.

**Sd/- Dr. Shaik Faheemullah (Advocate), H.No.5-9-258 & 259, Chamber E2, 2nd Floor, Santokh Towers, King Koti, Hyderabad. Cell : 9703957861**
**Date 10.10.2023, Place. Hyderabad**